TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU




ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 2 సంచిక : 20 సోమవారం 30 - 09 - 2024 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in

అలా చేసుంటే..

## పాక్‌కు పెద్ద ఆర్థిక ప్యాకేజీ ఇచ్చేవాళ్లం

- రాజ్‌నాథ్ సింగ్



శ్రీనగర్, తెలంగాణ ముచ్చట్లు : పాకిస్థాన్‌పై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. న్యూఢిల్లీతో పాక్ సత్సంబంధాలు కొనసాగించి ఉంటే బెయిల్‌అవుట్ ప్యాకేజీ కింద అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి ఇస్లామాబాద్ కోరినదాని కంటే పెద్ద ఆర్థిక ప్యాకేజీని ఇండియా ఇచ్చి ఉండేదని అన్నారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బండిపోర జిల్లాలోని గురేజ్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఆదివారం నాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు." మనం మిత్రులను మార్చగలం కానీ పొరుగువారిని మార్చలేం" అని మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా రాజ్‌నాథ్ ప్రస్తావిస్తూ, పాక్ సరైన సంబంధాలు కొనసాగించి ఉంటే ఐఎంఎఫ్ కంటే మనమే ఎక్కువ మొత్తంలో ప్యాకేజీ ఇచ్చి ఉండేవాళ్లమని అన్నారు. జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం కేంద్రం నిధులు ఉస్తుంటే, పాకిస్థాన్ మాత్రం చాలాకాలంగా ఆర్థిక సాయాన్ని దుర్వి నియోగంచేస్తోందనిఆరో పించారు. సొంతగడ్డపై

2లో

ఢిల్లీలో తెలుగు విద్యార్థులు ఆందోళన

## అప్రమత్తమైన పోలీసులు

ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు : తిరుమల లడ్డూ వివాదం కొనసాగుతూనే ఉంది. శ్రీవారి ప్రసాదంలో జంతువుల, పంది కొవ్వు కలిపారనే వార్త దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం, వేంకటేశ్వరస్వామి భక్తులు, హిందూ సంఘాల నాయకులు సీరియస్‌గా ఉన్నారు. స్వామివారి ప్రసాదం విషయంలో అపచారం చేశారంటూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సహా గత టీటీడీ పాలకమండలిపైనా పెద్దఎత్తున భక్తులు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో గత శుక్రవారం తిరుమల పర్యటన చేద్దామనుకున్న మాజీ సీఎం జగన్‌కు హిందూ సంఘాలు షాక్ ఇచ్చాయి. డిక్లరేషన్ ఇస్తేనే ఆలయంలోకి అనుమతిస్తామంటూ హెచ్చరికలు జారీ చేయడంతో జగన్ తన పర్యటన రద్దు చేసుకున్నారు. ఈ వివాదం నేపథ్యంలో ఢిల్లీలో తెలుగు విద్యార్థులు పెద్దఎత్తున నిరసన చేపట్టారు.

**విద్యార్థులు నిరసన..**

తాజాగా తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీని వ్యతిరేకిస్తూ ఢిల్లీలో తెలుగు విద్యార్థులు ఆదివారం నిరసన చేపట్టారు. సనాతన ధర్మ విలువల పరిరక్షణకు మద్దతుగా "ఆల్ ఇండియా తెలుగు స్టూడెంట్స్ అండ్ యూత్ అసోసియేషన్" పెద్దఎత్తున ర్యాలీ చేపట్టింది. ఢిల్లీ గోల్ మార్కెట్‌లోని టీటీడీ ఆలయం నుంచి ఏపీ



భవన్ వరకూ విద్యార్థులు భారీ ర్యాలీ చేపట్టారు. వేల మంది స్టూడెంట్స్ రోడ్లపైకి వచ్చి టీటీడీ ఆలయానికి దిష్టి తీసి కొబ్బరికాయలు కొట్టారు. తెలుగు విద్యార్థుల ర్యాలీ నేపథ్యంలో టీటీడీ ఆలయం, ఏపీ భవన్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు.

**సీబీఐ విచారణ చేయాలి..**

లడ్డూ ప్రసాదం కల్తీ అంశంపై సీబీఐతో దర్యాప్తు జరపాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఆలయాల పర్యవేక్షణలో ప్రభుత్వ జోక్యం ఉండరాదని, పీఠాధిపతులు, పండితులకు వాటి నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని కోరారు. ప్రసాదం కల్తీ అంశంపై జోక్యం చేసుకోవాలని ఆల్ ఇండియా తెలుగు స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేశ్

2లో



## వరద బాధితులకు సాయం

- మంత్రి బాల వీరాంజనేయ స్వామి

ప్రకాశం, తెలంగాణ ముచ్చట్లు : వరద బాధితులకు కూటమి ప్రభుత్వం మంచి ప్యాకేజీ ఇచ్చిందని మంత్రి బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. బాధి తులం

2లో

క్లీన్ అండ్ గ్రీన్‌కు

## మంత్రి నారా లోకేష్ చర్యలు

అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : 'క్లీన్ అండ్ గ్రీన్'లో భాగంగా మంగళగిరిలో పరిసరాల పరిశుభ్రతకు మంత్రి నారా లోకేష్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మంగళగిరిలో ఆదివారం మంత్రి నారా లోకేష్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా మంగళగిరిలో 'క్లీన్ అండ్ గ్రీన్'కు చర్యలు చేపట్టారు. ఈ పనులను ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తానని తెలిపారు.

**ప్రతి నెలా కార్మికులకు జీతాలు..**

కార్మికులను నియమించి గడ్డి తొలగింపు పనులకు మంత్రి లోకేష్ చర్యలు తీసుకున్నారు. సొంతంగా 5 గడ్డి తొలగింపు మిషన్ల కొనుగోలుతో పాటు ప్రతి నెలా కార్మికులకు జీతాలు చెల్లించనున్నారు.



మంత్రి లోకేష్ ఆదేశాలతో నియోజకవర్గంలో రోడ్లకు ఇరువైపులా గడ్డి, పిచ్చిమొక్కల తొలగింపు పనులు వేగంగా జరుగుతున్నాయి. మంత్రి లోకేష్ చూపిస్తున్న చొరవ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



జగన్ పాలనలో

## ఏపీకి ఎక్కువ నష్టం

పశ్చిమగోదావరి జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్ర విభజన కంటే జగన్ పాలన వల్ల ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. 2014-19 ఐదేళ్ల వైసీపీ పాలనలో పేదల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. ఇవాళ(ఆదివారం) పశ్చిమగోదావరి జిల్లాలో టిడ్కో ఇళ్లను మంత్రులు నిమ్మల రామానాయుడు,

2లో

వరద సాయం పట్టని

## కేంద్రం...మమత ఫైర్



కోల్‌కతా, తెలంగాణ ముచ్చట్లు : పశ్చిమ బెంగాల్‌ను వరదలు ముంచెత్తుతుండటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. వరద సాయం అందించడంలో కేంద్రం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందంటూ తప్పుపట్టారు. తీవ్ర వరద ప్రభావాన్ని ఎదుర్కొంటున్న ఉత్తర బెంగాల్‌లో ఆదివారం పర్యటించేందుకు బయలు దేరుతూ మీడియాతో మమతా బెనర్జీ మాట్లాడారు."కేంద్రం చేసిందేమీ లేదు, ఉత్తర బెంగాల్ మొత్తం జలదిగ్బంధంలో ఉంది. పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు అక్కడకు వెళ్తున్నాను. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ చాలా పెద్ద పెద్ద హామీలే ఇస్తారు, ఆ తర్వాత కనిపించరు. " అంటూ కేంద్రంపై సీఎం

2లో

## పండుగలకు చేనేత వస్త్రాలనే ధరిద్దాం

- నేతన్నలను ఆదరిద్దాం

అమరావతి, తెలంగాణ ముచ్చట్లు : పండుగలకు చేనేత వస్త్రాలనే ధరిద్దామని..నేతన్నలను ఆదరిద్దామని ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. నారా భువనేశ్వరి పిలుపు మేరకు చేనేతలకు అండగా నిలబడదామని పిలుపునిచ్చారు. పండుగలకు చేనేత వస్త్రాలను ధరించి నేతన్నలను ఆదరించాలని హెూంమంత్రి వంగలపూడి అనిత కోరారు. ఏపీ సచివాలయంలో హెూంమంత్రి అనిత ఇవాళ(ఆదివారం) మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెూంమంత్రి అనిత మాట్లాడుతూ... ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పిలుపు మేరకు తెలుగు ప్రజలు చేనేతలకు అండగా నిలవాలని హెూంమంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. ఒంట్లో నరాలను దారాలుగా పోగు చేసి కష్టపడి..రక్తంతో రంగులు




అద్దుతూ చెమటోడ్చే చేనేతల బతుకు చిత్రం మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. రాబోయే రోజుల్లో వరుస

2లో

# సంపాదకీయం

## పరిశ్రమగా పర్యాటకం

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా చంద్రబాబు నాయుడు గారు పర్యాటక రంగాన్ని ఇండస్ట్రీ గా గుర్తిస్తానని ప్రకటించడం అభినందనీయం. ఈ సందర్భంలో దేశంలో ప్రస్తుతం మన పర్యాటక రంగం గురించి మాట్లాడుకుందాం. మన దేశంలో ఉన్నన్ని పర్యాటక ప్రదేశాలు, ప్రపంచంలోని మరే దేశంలోనూ లేవు. ఆధ్యాత్మిక నిర్మాణాలలో కానీ, మహారాజులు కట్టించిన కోటలలో కానీ, అడవులు ,సముద్ర తీర ప్రాంతాలలో కానీ చూడటానికి ఒక జీవితకాలం సరిపోనన్నీ ప్రదేశాలు ఉన్నాయి. దానికి సరిపోయినంత ప్రచారాన్ని మనం చేసుకోవడం లేదు అనిపిస్తుంది. మరికొంత ప్రచారం చేసుకుంటే ఇప్పుడున్న దానికి పదింతల పర్యాటకం పెరిగే అవకాశం ఉంది. మనం సింగపూర్ నో, మలేషియానో, దుబాయ్ నో తీసుకుంటే అవి పర్యాటకులని ఎలా ఆకర్షిస్తున్నాయో గమనించాలి. దుబాయిలో ఎడారిలో ఇసుక దిబ్బల మీద డ్రైవ్ ని, ఎడారి మధ్య క్యాంప్ ఫైర్ ని ప్రత్యేక ఆకర్షణగా చూపించి పర్యాటకాన్ని అభివృద్ధి చేసుకోగలిగారు. సింగపూర్ ని చూస్తే భౌగోళికంగా కీలక ప్రాంతంగా ఉండటం వలన ప్రపంచ యుద్ధంలో కీలక పాత్ర పోషించిన ఒక చిన్న కట్టడాన్ని, పర్యాటక ప్రాంతంగా చూపిస్తున్నారు. వీటికి తోడు ప్రత్యేక ఆకర్షణగా షాపింగ్ మాల్స్ ! ఇవన్నీ మనదేశంలో లేక కాదు. మనదేశంలో చూడటానికి ఉన్న ఆకర్షణలను, ప్రపంచానికి చూపించడంలో వెనుకబడిపోయాం. ప్రపంచానికే కాదు. మన దేశం వారికి కూడా తెలియదు. ఇక్కడ ఒక చిన్న విషయం చెప్పాలి. మా మదర్ కు కాశ్మీర్ ను చూపించి, అమృత్సర్ తీసుకొని వెళుతూ దారిలో వాఘా బోర్డర్ 35 కిలోమీటర్లు అని చూసి బోర్డర్ కు వెళ్లాను. బోర్డర్ చూస్తాను అని అనుకున్నాను కానీ ఇక్కడ జరిగే అలాంటి సైనిక కవాతును చూస్తానని అనుకోలేదు. అమృత్సర్ లో జలియన్వాలాబాగ్ని చూస్తే కలిగిన ఉక్రోషాన్ని, వాఘా దగ్గర సైనిక కవాతు చూసినప్పుడు కలిగిన భావోద్వేగాన్ని వర్ణించడం కష్టం. వెకేషన్ కి విదేశాలకు వెళ్లండి. కానీ పిల్లలకు మనదేశంలో ఉన్న చారిత్రిక ప్రదేశాలను కూడా చూపించండి. ఇక మన ఏ.పీ విషయానికి వస్తే కృష్ణాజిల్లా నుంచి ఇచ్చాపురం వరకు, కర్నూల్ నుండి అనంతపురం వరకు ఒక్కో ప్రాంతం ఒక్కో రకం ప్రత్యేకతను సంతరించుకుంది. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న బొర్రా కేవ్స్, బలూమ్ గుహలు మీ పిల్లలకు చూపించారా? నవంబర్ నెలలో పసుపు పచ్చటి దుప్పటి కప్పుకున్నదా అన్నంత ఆశ్చర్యాన్ని కలిగించే అరకు అందాలను ఎంతమంది చూసి ఉంటారు. బుద్ధిజం విరాజిల్లిన ధాన్యకటకం గురించి పిల్లలకు చెప్పడంలో కూడా ఫెయిల్ అయ్యాం. యారాడ ఇసుక దిబ్బలు, ఋషికొండ దారి మలుపులు, సింహాచలం కొండలు విశాఖ సాగరతీరం ఎన్నిసార్లు చూసినా తనివి తీరదు. కృష్ణానది సముద్రంలో కలిసే హంసలదీవి, గోదావరి నది సముద్రంలో కలిసే అంతర్వేదిని ఒక్కసారైనా చూడాల్సిందే. రాజమండ్రి నుండి పాపికొండలకు వెళుతూ పేరంటాళ్లమ్మను ఎప్పుడైనా పలకరించారా? ఉండీ దగ్గర హౌస్బోట్ లో నది మధ్యలో లంచ్ చేయండి. మడ అడవులు సినిమాల్లోనే కాదు, ఏపీలో దండిగా ఉన్నాయి. శ్రీశైల మల్లన్న ను కలిసి మహానంది కోనేటి దగ్గర ఆడుకొని, అహోబిలం చిటారు కొండ ను ఎక్కారా? డిసెంబర్ నెలలో లంబసింగి లో చలికి వణికి, అంతపురం లోని లేపాక్షి కి వెళ్లి ఎండను ఆస్వాదించారా? ఎన్టీఆర్ జిల్లాలో చిల్లకల్లు నుండి 13 కిలోమీటర్ల లోపల కొండలలో వెలసిన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునే ముందు ప్రక్కనే ఉన్న కృష్ణానది సోయగాలను చూశారా? కోటిలింగాలపల్లి తెలుసా? కృష్ణాజిల్లా ఆవకాయను, గుంటూరు గోంగూరను, గోదావరి జిల్లాల పులస ని, నెల్లూరు చేపలపులుసు ను, రాయలసీమ రాగిసంకటిని కచ్చితంగా రుచి చూడవలసిందే . అన్నవరం ప్రసాదాన్ని, తిరుపతి లడ్డు రుచి ని ఎంత చెప్పినా తక్కువే .ఇలాంటి ప్రదేశాలు, అనేక సముద్రతీరాలు చెప్పాలంటే చాలానే ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు టూరిజాన్ని ఇండస్ట్రీ గా గుర్తించడంతోపాటు ప్రచారాన్ని పెంచాలి. ఇప్పటివరకు భారతదేశంలో పర్యాటకం, చూసిన వాళ్ళ ద్వారా తెలుసుకోవడమే ఎక్కువగా జరిగింది కానీ ప్రభుత్వాల ప్రచారం వల్ల కాదని అనిపిస్తుంది. రైల్వే స్టేషన్లలో నో, ఎయిర్పోర్టులోనో ఫోటోలు పెడితే సరిపోదు.బీచ్ లు,పోర్ట్ లు,కోటలు,లోయలు,కొండలు, గుట్టలు ప్రతి పర్యాటక ప్రాంతము ఎక్కడెక్కడ ఉన్నాయో, వాటిని చేరుకునే మార్గాలు ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం చేయించండి. ల్యాండ్ పూలింగ్ లాంటి ఒక అద్భుతమైన ఆలోచన చేసినట్లుగానే పర్యాటకాన్ని ప్రమోట్ చేయడానికి కూడా ఒక మంచి ఆలోచన చేస్తే మంచిది. చాలామంది యూట్యూబర్ లు అనేక రకాల టూర్లు చేస్తున్నారు. వర్షం పడే టైంలో అడవిలో టెంట్ వేసుకొని వంట చేసుకుని తిని, టెంట్లో స్టే చేద్దాం అనుకొనే తరం వచ్చింది. అలాంటి పిల్లలను కూడా దృష్టిలో పెట్టుకుని పర్యాటకాన్ని ప్రమోట్ చేస్తారని ఆశిస్తున్నాం.

## పండుగలకు చేనేత వస్త్రాలనే ధరిద్దాం

పండుగల నేపథ్యంలో మన సంస్కృతి, సంప్రదాయాలను చాటే వస్త్రాలను ధరించడంతో పాటు చేనేతల కళారూపాలకు పెద్దపీట వేయాలని కోరారు. 'మన కుటుంబంతో పాటు మన ఇంట్లో ఆనందంగా పండుగ చేసుకోవడంతో పాటు చేనేత వస్త్రాలపై ఆధారపడి బతికే అందరి ఇళ్లల్లో పండుగ సంతోషం నింపాలి' అని హోంమంత్రి వంగలపూడి అనిత కోరారు.

**జగన్ పాలన వల్ల ఏపీకి ఎక్కువ నష్టం: మంత్రి రామానాయుడు**

మరోవైపు... రాష్ట్ర విభజన కంటే జగన్ పాలన వల్ల ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. 2014-19 ఐదేళ్ల వైసీపీ పాలనలో పేదల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. ఇవాళ(ఆదివారం) పశ్చిమగోదావరి జిల్లాలో టిడ్కో ఇళ్లను మంత్రులు నిమ్మల రామానాయుడు, పొంగూరు నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ...పేదల కల నెరవేరాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.



## కనీ వినీ ఎరుగని రీతిగా ఇంద్రకీలాద్రిపై వేడుకలు: మంత్రి ఆనం

**విజయవాడ,తెలంగాణ ముచ్చట్లు :** దసరా పండగ సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై అమ్మవారిఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఏపీ దేవదాయశాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. కనకదుర్గ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు. సోమవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి దసరా ఉత్సవాలకు ఆహ్వానించనున్నట్లు మంత్రి ఆనం తెలిపారు.

**వారికే ప్రాధాన్యం..**

ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.."ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన దాదాపు 13శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన యజ్ఞం అమ్మవారి ఉత్సవాలు. ఏడాదికి ఒక్కసారి వచ్చే ఈ ఉత్సవాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు ఉత్సవాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించాం. వారికి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నాం. పార్కింగ్ లాట్స్, క్యూలైన్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం. హోల్డింగ్ ఏరియాల నుంచి భక్తులను క్యూ కాంప్లెక్సులకు వాహనాల్లో చేరుస్తాం. అమ్మవారి భక్తులకు వాటర్ బాటిళ్లు, ప్యాకెట్లూ ఇవ్వాలని నిర్ణయించాం. అందుకు 35లక్షల వాటర్ బాటిళ్లు, ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నాం.

**దర్శనం వేళలు..**

దేవాలయ పరిసర ప్రాంతాల్లో దాదాపు 120 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. ఆలయం మొత్తం నిరంతరం నిఘా ఉంటుంది. కంట్రోల్ రూమ్ నుంచి ఇదంతా అధికారులు పర్యవేక్షిస్తారు. వీవీఐపీల దర్శనాలు ఉదయం 8నుంచి 10గంటల వరకూ, మధ్యాహ్నం 2నుంచి 4వరకూ ఉంటాయి. వీవీఐపీల దర్శనాల సమయంలో సాధారణ భక్తులు దర్శనాలు ఆపడం జరగదు. వృద్ధులు, దివ్యాంగులు సాయంత్రం 4నుంచి 5వరకూ దర్శనం చేసుకోవచ్చు. అందరికీ బంగారు వాకిలి వరకే దర్శనం. అంతరాలయానికి అనుమతి లేదు. ప్రసాదాల విషయంలో ఏమాత్రం రాజీ పడం. ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగినా అధికారులను బాధ్యులను చేస్తాం.

**చంద్రబాబు అప్పుడే..**

పారిశుధ్య నిర్వహణపై విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో జిల్లా కలెక్టర్ సృజన సమీక్ష నిర్వహించారు. పారిశుధ్య బాధ్యతలు వీఎంసీ చూసుకుంటుంది. నగరమంతా ప్రత్యేక అలంకరణ 2వ తేదీ సాయంత్రానికి పూర్తి చేస్తాం. మూలా నక్షత్ర వేళలో సీఎం చంద్రబాబు కుటుంబ సమేతంగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అక్టోబర్ 1వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు డిపార్ట్మెంట్ హెడ్‌లతో ఏర్పాట్లపై తుది సమీక్ష ఉంటుంది" అని తెలిపారు.

## వరద బాధితులకు సాయం

తా సంతోషంగా ఉన్నారని చెప్పారు. బ్లూ మీడియా అపోహలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఇవాళ(ఆదివారం) ప్రకాశం జిల్లాలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా వరద బాధితులకు పరిహారం అందజేశామని స్పష్టం చేశారు. వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వరద బాధితులకు కోటి రూపాయల పరిహారం అందజేస్తానని చెప్పి ఎవరికి ఇచ్చారో కూడా తెలియదని విమర్శించారు. బోట్లతో ప్రకాశం బ్యారేజీని కూల్చాలని చూశారని ధ్వజమెత్తారు. తాము నిర్మించే వాళ్లమని..... వైసీపీ నేతలు విధ్వంసం చేసేవారని ఆరోపించారు. అందుకే ప్రజలు మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ నాయకులను ఇంటికి సాగనంపారని మంత్రి బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

## అలా చేసుంటే.. పాక్‌కు పెద్ద ఆర్థిక ప్యాకేజీ ఇచ్చేవాళ్లం

ఉగ్రవాద ఫ్యాక్టరీని నడిపేందుకు ఇతర దేశాల నుంచి పాకిస్థాన్ డబ్బులు కోరుతోందన్నారు."టెర్రరిజంపై ఎప్పుడు విచారణ జరిపినా అందులో పాక్ ప్రమేయం కనబడుతూనే ఉంది. ఉగ్ర శిబిరాలను ఆపేయాలని అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పాక్‌కు చెప్పిచూసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. 370వ అధికరణ రద్దుతో ఆశాభంగం కలిగిన పాక్ ఉగ్రవాదాన్ని పునరుద్ధరించే ప్రయత్నాలు సాగిస్తోంది. ఇక్కడ ప్రజాస్వామ్యం వెల్లువుకోవడం ఆ దేశానికి ఇష్టం లేదు. కానీ సొంతగడ్డపైనే పాక్‌కు గుణపాఠం చెప్పగలిగే సత్తా ఇండియాకు ఉంది. పాకిస్థాన్‌లోని ఎవరైనా ఇండియాపై దాడికి తలబడితే సరిహద్దులు దాటి మరీ స్పందిస్తాం" అని రాజ్‌నాథ్ తెలిపారు.

## 50 కోట్ల ఆస్తిని కొట్టేసే కుట్ర

- 'హత్యను గుండెపోటుగా చూపిన ఐపీఎస్?లు'
- సీఎం చంద్రబాబుకు బాధితురాలి ఫిర్యాదు



వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా వ్యవహరించిన ఐపీఎస్ అధికారుల ఆగడాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. ఆస్తి కోసం కొందరు తమ కుమారుడిని హత్య చేస్తే.. అప్పటి విజయవాడ సీపీ కాంతిరాణా తాతా, డీసీపీ విశాల్‌గున్నీ గుండెపోటు మరణంగా కేసును పక్కదారి పట్టించారని ఓ మహిళ సీఎం చంద్రబాబు వద్ద కన్నీటి పర్యంతమయ్యారు.

## వరద సాయం పట్టని కేంద్రం...మమత ఫైర్

మండిపడ్డారు. నేపాల్ నుంచి విడుదలైన 5 లక్షల క్యూసెక్కుల కోసీ నదీ జలాలతో రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు జలవిలయంలో చిక్కుకున్నాయని ఆరోపించారు. కూచ్ బెహార్, జల్పాయిగురి తదితర జిల్లాలు వరద ప్రభావానికి గురయ్యాయని చెప్పారు. దక్షిణ బెంగాల్‌లోని ఏడు జిల్లాల్లో తాను పర్యటించానని, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ డ్యామ్‌ల వద్ద డ్రెడ్జింగ్ చేయడంలో కేంద్రం విఫలం కావడంతో బెంగాల్‌లోని పలు జిల్లాలు వరదల్లో చిక్కుకున్నాయని ఆరోపించారు. దీనికి డీవీసీనే బాధ్యత వహించాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని, రాష్ట్ర యంత్రాంగం సహాయక కార్యక్రమాల్లో ముమ్మరంగా పాల్గొంటోందని చెప్పారు. చీఫ్ సెక్రటరీని నార్త్ బెంగాల్‌కు పంపామని, అక్కడి ప్రజలందర్నీ శనివారం రాత్రి సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. తాను కూడా అక్కడకు చేరుకుని అధికారులతో సమీక్ష జరిగిన తర్వాత మరింత సమాచారాన్ని తెలియజేస్తానన్నారు.

## జగన్ పాలనలో ఏపీకి ఎక్కువ నష్టం

పొంగూరు నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ...పేదల కల నెరవేరాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారని అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో రంగులు వేశారు. టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లను పూర్తి చేయకుండా.. వైసీపీ ప్రభుత్వంలో ఆ ఇళ్లకు రంగులు వేశారని విమర్శించారు. ఐదేళ్ల పాటు జగన్ పాలనలో ప్రజా సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేశామని అన్నారు. టిడ్కో ఇళ్లకు పూర్వ వైభవం తీసుకురావడం కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. ఇళ్ల లబ్ధిదారులను బలవంతంగా రుణగ్రస్తులను చేశారని చెప్పారు. పది శాతం పెండింగ్ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అతి త్వరలో ఇళ్లను అందజేస్తామని తెలిపారు. ఒక్క పాలకొల్లులోనే రూ.150 కోట్లు ఇళ్లను తాకట్టుపెట్టి ఆ నిధులను మాజీ సీఎం జగన్ పక్క దారి పట్టించారని విమర్శించారు. ప్రపంచ స్థాయిలో మళ్లీ అమరావతిని తిరిగి నిలబెట్టేందుకు మంత్రి నారాయణ కృషి చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

## ఢిల్లీలో తెలుగు విద్యార్థులు ఆందోళన అప్రమత్తమైన పోలీసులు

ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, టీటీడీ మాజీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి, మాజీ ఈవో ధర్మారెడ్డిపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని సురేశ్ డిమాండ్ చేశారు. ప్రసాదం కల్తీకి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**సుప్రీంకోర్టుకు వివాదం..**

మరోవైపు తిరుమల లడ్డూ వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. లడ్డూ వివాదంపై సీబీఐ విచారణకు ఆదేశించాలని బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి, టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పిటిషన్లు దాఖలు చేశారు. వీరిద్దరూ వేర్వేరుగా పిల్స్ దాఖలు చేశారు. అయితే ఈనెల 30న దీనిపై సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ విచారణ జరగనుంది. తిరుమల లడ్డూ వ్యవహారంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలపై విచారణ చేయాలని సుబ్రహ్మణ్యస్వామి విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని సుబ్రహ్మణ్యస్వామి కోరారు. అలాగే ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో గానీ, నిపుణులతో గానీ విచారణ చేయించాలని వైవీ సుబ్బారెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU అనుభవం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు తెలుగు దిన పత్రిక

# పిడుగు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే జారె





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : దమ్మపేట మండలం జగ్గారం శివారు బూరుగుగుంపు గ్రామం లో వారం రోజుల క్రితం పిడుగు ప్రమాదంలో గాయపడిన వారికి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ , రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ద్వారా ఉచితంగా ట్రీట్మెంట్ అందించిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మడివి సీతమ్మ, మడివి దుర్గమ్మ ,ఊకే రత్తమ్మ ని పరామర్శించారు, శతాధిక వృద్ధురాలు ఊకే బూదెమ్మ ని కలిసి కొద్దిసేపు ముచ్చటించారు అనంతరం అనారోగ్యంతో మరణించిన ఊకే వెంకప్ప భౌతికకాయానికి పూలదండ వేసి నివాళి అర్పించారు బాలరాజు గూడెం పంచాయతీ దెబ్బ గూడెం గ్రామంలో పాయం నాగేంద్ర దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# ఖమ్మంలో లేజర్ మ్యూజికల్ ఫౌంటేన్ ఎగ్జిబిషన్ ప్రారంభం

## -ముఖ్యఅతిథిగా మేయర్ పూనుకొల్లు నిరజ



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** దసరా పండగ సందర్భంగా ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ మైదానంలో ఏర్పాటు చేసిన లేజర్ షో ఫెస్టివల్ ఎగ్జిబిషన్ ను నగర మేయర్ పూనుకొల్లు నిరజ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా పండగ సందర్భంగా పిల్లలకు , పెద్దలకు , యువతకు అన్ని వయసుల వారికి ఆహ్లాదం కలిగించే విధంగా ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయడం సంతోష్కరంగా ఉందన్నారు . పట్టణ ప్రజలు సాయంకాలం వేల కుటుంబ సమేతంగా వచ్చి ఆనందంతో గడపాలని కోరారు . ఈ సందర్భంగా నిర్వాకులు బాలశౌరి , అప్పిరెడ్డి , అచ్చయ్య లు మాట్లాడుతూ 45 రోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని తెలియజేశారు . ఈ ఎగ్జిబిషన్లో అద్భుతమైన లేజర్ ఏర్పాటు చేయబడిందని దీనితోపాటు ఎంటర్టైన్మెంట్ కోసం 80 ఫీట్ల జాయింట్ వీల్ , బెంగళూరు పాలిసే 100 అడుగుల ముఖద్వారం , మేరీ కొలంబస్ , బ్రేక్ డాన్స్ , డ్రాగన్ ట్రైన్ , క్రాస్ వింగ్ తో పాటు అనేక రకాల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కమర్తపు మురళి , పాలెపు వెంకటరమణ , బుడిగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి

# 2003 బ్యాచ్ కానిస్టేబుళ్ల ఆర్థిక సహాయం



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఇటీవల అనారోగ్యంతో మరణించిన 2003 బ్యాచ్ కు చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ బానోత్ కోటేశ్వరరావు (భద్రాద్రి కొత్తగూడెం) కుటుంబ సభ్యులకు ఖమ్మం ఉమ్మడి జిల్లాకు చెందిన తోటి బ్యాచ్ పోలీస్ సిబ్బంది (ఏఆర్ %ఽ% సివిల్ ) తమవంతు సహాయంగా 2,40,000/- ఆర్థిక సహాయాన్ని అందించారు. అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి అకస్మాత్తుగా దూరమయ్యాడం... ఆయన్నే నమ్ముకున్న ఆ కుటుంబానికి సహాయం అందించేందుకు... తోటి మిత్రులు ఒక్కటయ్యారు. ఆ కుటుంబానికి తామున్నామని అండగా నిలిచారు. తలా కొంత చేయి వేసి పిల్లల భవిష్యత్తుకు తమవంతు భరోసా కల్పించారు. ఆదివారం కూసుమంచి మండలం రవిచెట్టు తండా లో వుంటున్న కుటుంబ సభ్యులను కలసి చెక్కు ను అందజేశారు. బెల్లం సత్యనారాయణ,మామిడాల శీను, మల్లేష్ గజేందర్, రాజు, విజయ్, కృష్ణ, రామయ్య, సోమరాజు, పకీర తదితరులు పాల్గొన్నారు.

# అందరితో కలిసి.. అందరి అభివృద్ధే నా లక్ష్యం

## - ఎమ్మెల్సీ ఆమేర్ అలీఖాన్




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ ఉద్యమం సందర్భంగా అందరూ పెట్టుకున్న ఆకాంక్షలకు అనుగుణంగా అందరితో కలిసి, అందరి అభివృద్ధిని సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నానని ఎమ్మెల్సీ సీయాసత్ చీఫ్ ఎడిటర్, ఎమ్మెల్సీ ఆమేర్ అలీ ఖాన్ అన్నారు. డెమోక్రాటిక్ మైనార్టీస్ ఫ్రెంట్ ఆధ్వర్యంలో ఆదివారం టీఎన్జీఓ ఫంక్షన్ హాల్లో తొలిసారిగా ఖమ్మం విచ్చేసిన ఆమేర్ అలీ ఖాన్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం గోపగాని శంకర్ రావు అధ్యక్షతన జరిగిన సన్మానోత్సవ సభా కార్యక్రమంలో ఆమేర్ అలీ ఖాన్ ప్రసంగించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే తన ధ్యేయమని తెలంగాణాలో ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీల కన్నా వెనుకబడ్డ ముస్లీంల అభివృద్ధి కోసం తగిన ప్రణాళికలతో అభివృద్ధి బాటలు వేయడం తన ధ్యేయంగా పెట్టుకున్నానని అన్నారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా అన్ని వర్గాల సాముహిక అభ్యున్నతి లక్ష్యంగా అందరు కలిసి కట్టుగా పోరాడిన అనంతర కాలంలో కొందరికే లబ్ధి జరిగిందని అన్నారు. ముఖ్యంగా నీళ్లు, విద్యుత్ వంటి మౌళిక సమస్యల పరిష్కారం ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత తీరిపోతాయని భావించినా ఏదీ సఫలీకృతం కాలేదని అన్నారు. తనకు ఇంకా ఆరేళ్లపాటు ఎమ్మెల్సీ పదవి కాలం ఉంటుందని, తన హయాంలో సవత్సరానికి లక్ష మందికి అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్నానని అన్నారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా ఎదుగుతుందని, ఈ క్రమంలోనే అందరితో.. అందరి అభివృద్ధి లక్ష్యంగా తాను ఎస్సీ, ఎస్టీ, బీసీలతో కలసి మైనార్టీల అభివృద్ధికి, అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి ప్రణాళిక బద్దంగా కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ అంటేనే దేశంలో గంగా, జమున, తెహెజీబ్కు ప్రతీక వంటిదని ఇక్కడ మత సామరశ్యం వెల్లివిరుస్తుందని, హిందూ, ముస్లీలతో పాటు సిక్కు, ఇసాయి కూడా భాయీ.., భాయియేనని అన్నారు. ఇది కేవలం నినాదంగా మిగిలిపోకుండా, ఆచరణలో తీసుకురావడమే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. తొలుత తెలంగాణ అమరవీరులకు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి మృతికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్, టీజేఏసీ జిల్లా మాజీ చైర్మన్ కూరపాటి రంగరాజు, టీజేఎస్ విభజన విభాగం జిల్లా అధ్యక్షులు సయ్యద్ సలీం, తొలిమలిదశ ఉద్యమ కారులు అర్వపల్లి విద్యాసాగర్, ఉద్యమకారుల ఫోరం నాయకులు డాక్టర్ కేవి.కృష్ణారావు, ఎంపీజే జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసిం డెమోక్రాటిక్ మైనార్టీస్ ఫ్రంట్ నాయకులు సయ్యద్ అజీమ్, షేక్ ఖాజా మీయా, ఎండీ షఫీ ఖాన్, ఉమర్ అలీబాబా, షేక్ సర్దార్ హుస్సేన్, జనసమితి ఖమ్మం నియోజకవర్గ కో ఆర్డీనేటర్ బెల్లంకొండ నాగేశ్వరరావు, టీజేఎస్ జిల్లా యూత్ కన్వీనర్ బట్టు రాజేందర్, పగడాల నరేందర్, నబీ, సాధిక్, యాకుబ్, అబ్దుల్ రహమాన్, సైదాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ లక్ష్మీ మంగను విధుల్లోకి తీసుకోవాలి



**టి.నరసాపురం, తెలంగాణ ముచ్చట్లు :** ఆశా వర్కర్ లక్ష్మీ మంగను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. టి.నరసాపురం పీహెచ్‌సీ పరిధిలోని ఆశా వర్కర్ లక్ష్మీ మంగను విధుల నుంచి తొలగించడంతో గత మూడు రోజులుగా స్థానికపీహెచ్‌సీ వద్ద అశా వర్కర్లు ఆందోళన నిర్వహిస్తున్నారు. మూడవ రోజు శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు లక్ష్మీ మంగను విధుల్లోకి తీసుకోవాలని ఈ గొడవలకు కారణమై, లైంగిక వేధింపులకు పాల్పడిన నాగబాబు అనే ఉద్యోగిని సస్పెండ్ చేయాలని డిమాండ్చేశారు. ఆశా వర్కర్‌ను తొలగించడం, రాజకీయ కక్ష వేధింపులే అని అన్నారు. ఈ సందర్భంగా గండిగూడెం గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు శేషు మాట్లాడుతూ లక్ష్మీ మంగ విధులు సక్రమంగానే నిర్వహి స్తుందని, ఇది రాజకీయ కుట్ర అని, ఆమెను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ మేరకు ఆశ వర్కర్లు వినతి పత్రాన్ని టీ నర్సాపురం పంచాయతీ గ్రామ సభ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఆమేర్ అలీఖాన్‌కు మైనార్టీ గ్రామీణ వైద్యుల వినతి

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :**ఇటీవల శాసన మండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన సీయాసత్ ఉర్దు దినపత్రిక చీఫ్ ఎడిటర్ ఆమేర్ అలీఖాన్ ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం ఖమ్మం నగరానికి విచ్చేయగా మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు ఆయనకు వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్రప్రభుత్వం ద్వారా ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపునివ్వాలని, అదే విధంగా మెడికల్ కౌన్సిలింగ్ దాడులు నిలిపివేయాలని ఆర్ఎంపీ, పీఎంపీలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని 50 సంవత్సరాలు దాటిని వారికి పింఛన్లు మంజూరు చేయడంతోపాటు డబుల్బెడ్రూం ఇళ్లులేదా, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రంలో కోరారు. స్థానిక టిఎన్జీఓ ఫంక్షన్ హాల్లో మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ నజీరుద్దీన్, గౌరవ అధ్యక్షులు ఎక్కే.హసన్, జిల్లా అధ్యక్షులు ఎక్కే. హసన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జానీమియా, జిల్లా కోశాధికారి ఎస్కే. బాబుసాహేబ్, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ ఖాసీం, షేక్ చాంద్ పాషా లు ఎమ్మెల్సీ ఆమేర్ అలాఖాన్కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రత్యేక శిక్షణతో పాటు గుర్తింపునిచ్చారని గత టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా శిక్షణ ఇచ్చి గుర్తింపునిస్తామని తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయలేదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి ఆర్ఎంపీ, పీఎంపీలకు తగిన న్యాయం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రాతినిధ్యం వహిస్తారని తమకి విజ్ఞప్తి చేస్తున్నామని వినతి పత్రంలో సంఘం నాయకులు పేర్కొన్నారు. వినతిపత్రం సమర్పించినవారిలో జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ ఆశ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్. మహుమ్మద్ సాహేబ్, ప్రచార కార్యదర్శులు షేక్ అమీర్, షేక్ జానీ, కార్యదర్శులు షేక్ అబ్దుల్, షేక్ మస్తాన్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ మన్సుర్ అలీ, షేక్ షాజహాన్, షేక్ నబీ, షేక్ అలీ, షేక్ అహ్మద్ పాషా, షేక్ వలీ, షేక్ మహిముద్, షేక్ బాజీ, షేక్ రబ్బానీ, షేక్ ఇస్సాక్ పాషా తదితరులు ఉన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU అనుభవం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న తెలంగాణ ముచ్చట్లు తెలుగు దిన పత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను.
94936 69669, 9391230209

# ఖమ్మం లో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

## - యస్ఆర్ బిజీ యన్ ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం డిమాండ్.



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఖమ్మం లో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు ఈ విద్యాసంవత్సరమే ప్రకటించాలని లేదా జిల్లా లోనిడిగ్రీ కళాశాల లను కలిపి క్లష్టర్ యూనివర్సిటీ గా వెంటనే ప్రకటించాలని ,యస్ఆర్ %డ%బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది.అందుకోసం స్థానిక మంత్రులు కృషి చేయాలని కోరారు.ఆదివారం సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమల రావు అధ్యక్షత నస్థానిక విడిఓ కాలనీలో జరిగిన కార్యవర్గ సమావేశం ఈమేరకు తీర్మానించింది.సమావేశ వివరాలు విలేకరుల సమావేశంలో యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం ప్రదానం కార్యదర్శి వీరెల్లి ఆనంద్ కుమార్ పత్రికలకు వెల్లడించారు.ఇటీవల జరిగిన యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అపూర్వ సమ్మేళనం విజయవంతం చేసిన పూర్వ విద్యార్థుల కు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా కళాశాల ఎదుర్కొంటున్న ప్రదానం సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నున్నట్లు వారు తెలిపారు.యస్ఆర్%డ%బిజీయన్ఆర్ కళాశాల లో 13పిజీ కోర్సులు నిర్వహిస్తున్నప్పటికీ వసతులు తరగతులకు లేకపోవడం శోచనీయమన్నారు.ఖాళీచేసిన కూరగాయల మార్కెట్ స్థలం కళాశాల ది కళాశాల కిచ్చి దానిలో బిజీ తరగతులు కోసం లెక్చరర్ వాళ్ళు నిర్మించాలని వారు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.జిల్లా కోర్టు,ఐటి హబ్ లను విశాలమైన ప్రదేశాలకుతరలించే పక్షంలో ఆభవనాలను యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల కు తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు.అనేక ఏండ్లుగా చెల్లించిన కాడా బిల్డింగ్ అద్దె ఉన్నతాధికారులు వద్ద పోగుపడి ఉన్నందున కళాశాల మరమ్మత్తులు కొరకు దానిని కళాశాల కు విడుదల చేయాలని కోరారు.కళాశాల భూరి విరాళం దాత గెంటేల నారాయణ రావు పేరును ఇల్లెందు రోడ్డుకు నారాయణరావు మార్గంగా ప్రకటించాలని,ఆయన విగ్రహాలు ఇల్లెందు క్రాస్ రోడ్డు,లేదా లకారం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని కోరారు.యస్ఆర్ %డ%బిజీయన్ఆర్ కళాశాల ఔన్నత్యం పెంపుదల, అబివృద్ధి కోసం పూర్వ విద్యార్థి సంఘం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.కార్యవర్గ సమావేశం లో యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం కార్యవర్గ సభ్యులు యస్.మణిభూషనాచారి,యం.గుట్టయ్య,ఊడుగు వెంకటేశ్వర్లు, నాళ్ళబానూచందర్,కట్టెకోల చిన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడస్ఫూర్తి చాటిన విజేతలకు ట్రోఫీలు అందజేసిన పోలీస్ కమిషనర్





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఆటల్లో గెలుపోటములు సహజమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.సిటీ పోలీస్ శిక్షణ కేంద్రం పరేడ్ మైదానంలో ట్రైనీ కానిస్టేబుళ్ల (సివిల్ %డ% ఏ ఆర్) రెండు రోజుల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ క్రీడా పోటీలు నిర్వహించారు.


ఆదివారం గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యతిథిగా హజరైన పోలీస్ కమిషనర్ గారు ముందుగా క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ ఈవెంట్లలో పోటీ స్ఫూర్తిని మెచ్చుకుంటూ విజేతలకు ట్రోఫీలు, పతకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...పోలీస్ శిక్షణ కేంద్రంలో విజయవంతంగా తొమ్మిది నెలల శిక్షణ కాలం రెండు నెలలలో పూర్తి కానున్న నేపథ్యంలో ఈ ఆటల పోటీలు మరింత ఉత్సాహాన్ని, ఉపశమనాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని అన్నారు. గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించి ఇదే టిమ్ స్ఫూర్తితో ముందుకు సాగుతూ ఉత్తమ ప్రతిభ కనబర్చాలని అకాంక్షించారు. కార్యక్రమంలో సిటిసీ ప్రిన్సిపల్/ అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్ , ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఏసీపీలు రవి, సాంబరాజు, ఆర్ ఐ అప్పాలనాయుడు, నాగుల్ మీరా సిఐలు హనూక్, రాజిరెడ్డి, రమేష్, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వనరుడు గుర్రం జాషువా జయంతి



ఒంగోలు, తెలంగాణ ముచ్చట్లు : స్థానిక సి.వి.యన్ రీడింగ్ రూంలో శనివారం శ్రీ నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవయుగ కవి చక్రవర్తి, విశ్వకవి, కవికోకిల గుర్రం జాషువా 129 వ జయంతి సభను ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు మిడసల మల్లికార్జునరావు అధ్యక్షతన, కార్యదర్శి కనమాల రాఘవులు నిర్వహణలో జరిగింది. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ గుర్రం జాషువా తెలుగు సాహితీ పూతోటలో విర బూసిన సాహితీ సుగంధ పుష్పమని, ఆయన పేరు వింటేనే మల్లెలు సుగంధ పరిమళాల్ని వెదజల్లుతాయని, ఆయన కవిత్వమునే ఆయుధంగా మార్చుకొని మూఢాచారాలపై తిరగబడ్డ మహాకవియని పేర్కొన్నారు. ముఖ్య అతిధులుగా పాల్గొన్న నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ సంఘ సంస్కరణే ఆయన కావ్య లక్షణాలని, వర్గ సంఘర్షణ, ఆర్థిక ఉద్దేశాలు, దోపిడి వర్గాల పై తిరుగుబాటు చేసిన అభ్యుదయవాదియని ప్రశంసించారు. కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు ప్రసంగిస్తూ జాషువా తన జీవితాన్ని శాశ్వత సత్యాలను, మానవత్వాన్ని చెప్పే దిశగా నడిపించిన వ్యక్తని, ఆయనకు జీవితం ఎన్నో పాఠాలు నేర్పిందని తనకు ఇద్దరు గురువులు ఉన్నారని ఒకరు పేదరికం, మరొకరు కుల మత భేదం అని చెప్పేవారని తెలిపారు. డా పరాకుంశం కేశవా చార్యులు మాట్లాడుతూ వడగాల్పు నా జీవితమైతే వెన్నెల నా కవిత్వం అంటూ చీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందారని ఉటంకించారు. కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, రాయపాటి ఆశీర్వాదం, కరవది సుబ్బారావు, ఆపరేటర్ వెంకటేశ్వర్లు, గుంటూరు సత్యనారాయణ, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, నూకతోటి శరత్ బాబు, మిట్నసల శాంతారావు, ఐ.నరసింహారావు, కోపోలు వెంకటేశ్వర్లు, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు రంగస్వామి దర్శనానికి తరలి వచ్చిన భక్తులు




రాచర్ల, తెలంగాణ ముచ్చట్లు : రాచర్ల మండలం జె పుల్లల చెరువు గ్రామానికి 10కిలోమీటర్ల దూరములో దట్టమైన నల్లమల అడవి ప్రాంతంలో శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి వారి దేవస్థానం కలదు. వారంలో ఒకరోజు అనగా శనివారం భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుంటారు. వచ్చిన భక్తులకు ఆలయ ఈవో బి రమేష్ అన్ని ఎర్పాట్లు చేశారు. ప్రతి శనివారం గిద్దలూరు డిపో నుండి బస్సు సౌకర్యం కలదు. అలాగే వచ్చిన భక్తులకు వివిధ అన్న సత్రములలో అన్నధానం సౌకర్యం కలదు.

# రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఆదివారం రఘునాధపాలెం మండలం పరిధిలోని కోయచలక ఉన్నత పాఠశాల లో శనివారం రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీ నిర్వహించి, వారిచే ప్రతిజ్ఞ చేయించారు గెలుపొందిన వారికి రిలయన్స్ ఫౌండేషన్ వారు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట మేనేజర్ సిహెచ్ వరహాలు, ప్రధానోపాధ్యాయురాలు పి. శిరీష ,ఉపాధ్యాయులు శ్రీనివాస శాస్త్రి ,జగదీష్ బాబు ,శారద ,హంసలి నాగేశ్వరరావు, రామోజీ రిలయన్స్ ఖమ్మం జిల్లా ప్రతినిధి చల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పిఎమ్ఏవై గ్రామీన్ ఇల్లులకు యూనిట్ విలువ పెంచాలి

## - "మన ఇల్లు-మన గౌరవం" ప్రత్యేక గ్రామ సభలో ధారేల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి



ధారెల,తెలంగాణ ముచ్చట్లు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పిఎమ్ఏవై గ్రామీన్ 2021-2022 సంవత్సరం గాను ఏజెన్సీ ప్రాంతాల్లో వచ్చిన ఇల్లులకు ఒక యూనిట్ విలువ 1.80 లక్ష రూపాయలు ఉందని, ఇప్పుడున్న మెటీరియల్స్ ధరలకు హ ప్రభుత్వం ఇచ్చేయూనిట్ ధరతో స్లాబ్ ఇల్లు కట్టుకోవడం సాధ్యం కాద,నాడు 2016-2017 తెలుగు దేశం ప్రభుత్వంలోఎస్టిపివిటిజి కులలకు లక్ష రూపాయల, మిగత కులాలకు 75000 వేల రూపాయలు అధనంగాఇచ్చారని, నేడు టీడీపీ - జనసేనా - బిజెపి కూటమి ప్రభుత్వం ఉందని ఇల్లు కట్టుకోనే పేదవాడికి న్యాయం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ పాంగీ పాండు రంగ స్వామి ప్రభుత్వానికి కోరారు. మండల హౌసింగ్ ఏఈ సీహెచ్ కృష్ణ రావు, పంచాయితీ కార్యదర్శి జీ. అర్జయ్య, ఇంజినీరింగ్ అసిస్టంట్ ఎస్.గిరీష్ దొర, హౌసింగ్ సిబ్బంది, ఏన్జియస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది వెలుగు సిబ్బంది, ఇళ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు



చిత్తూరు,తెలంగాణ ముచ్చట్లు : చిత్తూరు జిల్లా పలమనేరు సి ఐ నరసింహ రాజు మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులపై విస్తృతమవు తున్న పోలీసు తనిఖీలు మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదా రులపై కఠిన చర్యలు తప్పవని పలమనేరు సిఐ వాహనదారులను హెచ్చరిం చారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవ్వడం, లేదా ఇతరవాహనాలను ఢీకొట్టి ప్రమాదాలకు కారకులవుతున్నారన్నారు. ఇటువంటి వాహనదారులను కట్టడి చేసేందుకు ప్రతీ రోజూ ప్రత్యేకంగా డ్రైవ్ చేపడుతున్నామన్నారు. మద్యం సేవించి ప్రమాదాలకు కారకులవుతు న్నారన్న విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్న న్యాయస్థానాలు కూడా మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులపై కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నా యన్నారు. కావున పట్టణంలోని ప్రజలు మద్యం సేవించి వాహనాలను నడపకుండా జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు.

# గాంధీ జయంతి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ విత్తనాల పంపిణీ కార్యక్రమం




అల్లూరి, తెలంగాణ ముచ్చట్లు : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆర్ రవిచంద్రన్ పిలుపుమేరకు కోటి విత్తన బంతులు కార్యక్రమాల్లో భాగంగా పాడేరు వాసవి క్లబ్ పాడేరు వనిత వాసవి క్లబ్ వారి సంహిక్యంతో పదివేల విత్తన బంతులు తయారు చేయడం జరిగింది. వీటిని అక్టోబర్ 2 నాడు పాఠశాలలో దేవాలయాలలో ఆర్ అండ్ బి వారికి ఫారెస్ట్ వారికి పంపిణీ కార్యక్రమం జరుగుతుంది విత్తనాల బంతులు తయారు చేసిన వారిలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వుడా తిరునాధరావు జిల్లా వైస్ గవర్నర్ సత్యవరపు సోమరాజు క్లబ్ ప్రెసిడెంట్ డి వీర్రాజు వాసవి క్లబ్ సభ్యులు వనిత వాసవి సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక

# సామాన్యులకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

## - కలెక్టర్ అనుమతితోనే తహశీల్దార్ల పై కేసులు నమోదు చేయాలి
## - రెవెన్యూ ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్
## - తహశీల్దార్ల బదిలీలపై త్వరలో ఉద్యోగ సంఘాలతో సమావేశం
## - 33 జిల్లాల తహశీల్దార్లతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖాముఖి





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరిచిన విధానాన్ని, జరిగిన తప్పులను సరిచేసి రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి, బలోపేతం చేసే దిశగా పటిష్టమైన విధానాన్ని రూపొందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. సామాన్యులకు, రైతులకు మేలు జరిగేలా కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నామని, ఇప్పటికే ఇందుకు సంబంధించిన కసరత్తు చివరి దశకు చేరుకుందన్నారు. షామీర్ పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో ఆదివారం నాడు 33 జిల్లాల తహశీల్దార్లతో మంత్రి ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్తులు, స్థలాలు కాపాడే విషయంలో పేదలకు సహాయం అందించడంలో రెవెన్యూ యంత్రాంగం పనితీరు మరింత మెరుగుపడాలని మరింత వేగం పెరగాలని అన్నారు. ఒక్క అంగుళం ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణలకు గురి కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సిబ్బంది పూర్తిగా సహకరించాలి, వారి సమస్యలను పరిష్కరించాలి. రెవెన్యూ ఉద్యోగులు మరింత పట్టుదలతో సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు, అభివృద్ధి సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్దిదారులను గుర్తించడంలోను, వారికి సంక్షేమ పథకాలను అందించడంలోను రెవెన్యూ యంత్రాంగం పాత్ర కీలకమైనది. అందులో తహశీల్దార్ల పాత్ర అతి ముఖ్యమైనది. ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుంది. ఈ విభాగం సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు, ఆకాంక్షలు నెరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయని అన్నారు. ప్రజలు కోరుకుంటున్న దిశలో రెవెన్యూ వ్యవస్థ పనిచేస్తుందా, లేదా అని ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఉద్యోగులకు సూచించారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే రైతులు, పేదలు, సామాన్యులకు వీలైనంత మేరకు చేయగలిగినంత సహాయం చేయాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా కూడా పేదసామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటుంది. వీధి విధానాలు రూపొందిస్తుంది. దానికి అనుగుణంగానే క్షేత్రస్థాయిలో తహశీల్దార్లు పని చేయాలి. కలెక్టర్ నుండి అనుమతి తీసుకున్న తర్వాతే తహశీల్దార్ల మీద కేసులు నమోదు చేసేలా రాష్ట్ర డీజీపితో చర్చించి త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. అలాగే రెవెన్యూ సిబ్బంది కోసం హైదరాబాద్ లో ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వం హడావుడిగా మండలాల సంఖ్యను పెంచింది కానీ, దానికి తగినట్టుగా కార్యాలయాలను ఏర్పాటు చేయలేదని, చేసిన వాటిలో మౌళిక వసతులు కూడా ఏర్పాటు చేయలేదని అవసరమేరకు సిబ్బందిని కూడా నియమించలేదని వీటిని దృష్టిలో పెట్టుకుని తహశీల్దార్ల కార్యాలయాలలో మౌళిక వసతులను కల్పించడంతో పాటు రెగ్యులర్ స్టాఫ్, పదోన్నతులు, కోర్టు ఖర్చులు, అద్దె భవనాలు, అద్దె వాహన బకాయిలతో పాటు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహశీల్దార్ల బదిలీలపై ఉద్యోగ సంఘాలతో చర్చించి త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రభుత్వానికి అత్యంత కీలకమైనదని ఈ శాఖ బాగా పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుంది, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. దాదాపు ఐదు సంవత్సరాలనుంచి పెండింగ్ లో ఉన్న 300 మంది ఉద్యోగుల మెడికల్ రీయంబర్స్మెంట్ ఫైళ్లను మంత్రిగారు క్లియర్ చేశారని వెల్లడించారు. సుధీర్ఘంగా జరిగిన ఈ సమేవేశంలో దాదాపు రెండు గంటలపాటు వివిధ జిల్లాలనుంచి వచ్చిన తహశీల్దార్లు గత ప్రభుత్వంలో ఎదురైన సమస్యలను వాటి వల్ల ప్రజలు ఎదురుకొన్న ఇబ్బందులను భవిష్యత్తులో ఏ విధంగా చేస్తే బాగుంటుందని పలు అంశాలను ఈ సమావేశంలో ప్రస్తావించారు. ఈ సమావేశంలో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ శ్రీ గౌతమ్ పొత్రు ఐఏఎస్, ట్రెసా అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు వి. లచ్చి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్ అసోసియేషన్ అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:** మండలంలోని తాటికాయల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లెపాక సంపత్ తండ్రి బొల్లెపాక వెంకటయ్య ఇటీవలే మరణించగా ఆదివారం దశదిన కర్మ నిర్వహించారు. ఈకార్యక్రమానికి మాజీ ఉపముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య హాజరై వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రాజయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుర్సపల్లి రమేష్,గుగ్రపు ప్రవీణ్,చుక్క అరుణ్,ఇల్లందుల సురేష్,వెంకటయ్య కుటుంబ సభ్యులు సంపత్,శివ,రాజు, బంధువులు బొల్లెపాక నర్సయ్య,బిక్షపతి,ఎడ్ల వంశీ,బొల్లెపాక రమేష్,పట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవర చిత్రం విజయంతో పంపన సతీష్ ఆధ్వర్యంలో అభిమానులు సంబరాలు

**రావులపాలెం, తెలంగాణ ముచ్చట్లు :** దేవర చిత్రం విజయంతో పంపన సతీష్ ఆధ్వర్యంలో అభిమానులు ఆనందోత్సవాలు జూనియర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన దేవర సినిమా సెప్టెంబర్ 27 శుక్రవారం నాడు విడుదలై ఘన విజయం సాధించిందంతో ఎన్టీఆర్ అభిమానులు సంబరాలు జరుపుకున్నారు ధియేటర్ వద్ద కేక్ కట్ చేసి బైక్ ర్యాలీతో జై ఎన్టీఆర్ అంటు ఫ్లెక్సీలతో అభిమానంతో ఆనందం వ్యక్తం చేశారు రావులపాలెం టౌన్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ పంపన సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో శీలం నాని రాయుడు ప్రభాకర్. మట్టపర్తి మణికంఠ.మానే తిరుపతి గౌడ్.మామిడిశెట్టి సురేష్ .నువ్వుల వంశీ కోడి రవికుమార్. పాటి సాయికృష్ణ వాసంశెట్టి శివ. అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## చెత్త పన్ను రద్దు చేసిన మంచి ప్రభుత్వం



**పాడేరు తెలంగాణ ముచ్చట్లు :** వైసిపి ప్రభుత్వంలో ప్రజలను పట్టి పీడించి బలవంతంగా వసూలు చేసిన చెత్త పన్నును ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రద్దు చేశారని దసరా కానుకగా మహిళలకు శుభవార్త చెప్పారని 51 డివిజన్ కార్పొరేటర్ ముప్పవరపు భారతి ఆధ్వర్యంలో జరిగిన మా మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలు ఉద్దేశించి పాల్గొని ప్రసంగించారు. సూపర్ సిక్స్ పథకంలో ఇప్పటికే పెన్షన్ పథకాన్ని 3000 నుండి నాలుగు వేలకు పెంచి ఇంటి వద్దని ఇస్తున్నారని 51 డివిజన్ కార్పొరేటర్ ముప్పవరపు భారతి అన్నారు. జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అందులో భాగంగా మెగా డీఎస్సీ 16,816 ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని డిసెంబర్లో పరీక్షలు నిర్వహిస్తున్నారని, దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి పంపిణీ చేస్తారని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ భూములను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దోచుకోవడానికి ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రద్దు చేస్తామని చెప్పిన ప్రకారం రద్దు చేసి రైతులకు న్యాయవాదులకు బాసటగా నిలిచారని, సూపర్ సిక్స్ పథకంలో వంద రోజుల్లో నాలుగు పథకాలు అమలు చేసినప్పటికీ, పులివెందుల శాసనసభ్యుడు వైయస్సార్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి సూపర్ సిక్స్ పథకాలు అమలు కావటం లేదని తిరుమలలో లడ్డు ప్రసాదం పై జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలు పాపాలు శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి బయట ప్రపంచానికి బట్టబయలు చేశారని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది డివిజన్ అధ్యక్షులు రాయవరపు బాబురావు తెలుగుదేశం పార్టీ 39 యూనిట్ నాయుడు మధు నాయకులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మద్యంతాగి వాహనాలు నడిపిన 17 మందికి 1,70,000/- రూ. జరిమానా విధింపు

### - ఎస్పీ మణికంఠ చందోలువాక్య



**చిత్తూరు,తెలంగాణ ముచ్చట్లు : :** చిత్తూరుజిల్లా ఎస్పీ వి.ఎన్ మణికంఠ చందోలు, ఐపీఎస్ ఆదేశాల మేరకు చిత్తూరు సబ్ డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్ ఆద్వర్యంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు వాహన తనిఖీ చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 17 మంది పట్టుబడ్డారు. వీరిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో శనివారం ప్రవేశపెట్టగా జడ్జ్ శ్రీమతి ఉమాదేవి వాహనదారులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మొత్తం 1,70,000/- రూ.ల ఫైన్ విధించడం జరిగింది. ఈ 9 నెలల వ్యవధిలో చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన 339 మందికి సుమారు 28.7 లక్షల రూపాయల ఫైన్ విధించడం జరిగింది. రోడ్డుభద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లాలోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ నిత్యబాబు గారు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుంది.

## బాల్ బ్యాడ్మింటన్ జూనియర్స్ కు ఎంపికైన కూనూరు విద్యార్థులు



**తెలంగాణ ముచ్చట్లు ,జఫర్గడ్:** హన్మకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జూనియర్ బాలబాలికల ఎంపిక క్రీడలు నిర్వహించారు. ఇందులో భాగంగా మండలం లోని కూనూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుచున్న సుతారి రిషిత, డి అక్షయ ,మరియు వేముల హేమంత్ (10వ తరగతి ) ఈ పోటీల్లో ఎంపికయ్యారు. కాగా పల్లె గౌతమి (9వ తరగతి)స్టాండ్ బై గా ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పారదర్శకంగా ఎంపిక చేసిన బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి వీరన్న, ఉపాధ్యక్షులు గాదేపాక అయోధ్య మరియు జనగామ జిల్లా కోశాధికారి కాటం రాజిరెడ్డి కి ఫిజికల్ డైరెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి క్రీడాకారులు 1వ తారీకు నుండి 3వ తారీకు వరకు జేఎన్ఎస్ స్టేడియంలో క్యాంపుకు హాజరు కావాలి తదనంతరం నాలుగో తారీకున హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి పాల్గొంటారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు కాగా వీరిని పాఠశాల హెడ్మాస్టర్ మరియు జఫర్గడ్ మండల విద్యాధికారి ఎండి పర్వేజ్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in